2 లో..



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. విజయసేనారెడ్డిని కలిసిన జిల్లా కలెక్టర్

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 21 సెప్టెంబర్ 2025 పేజీలు : 14




# సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలి

- వైరల్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారిని నిరంతరం పరీక్షిస్తూ వారికి నయమయ్యే విధంగా చికిత్స అందించాలి
- డాక్టర్లు వారి పరిధిలోని అంగన్వాడీలు, ప్రాథమిక పాఠశాలలు, హాస్టళ్లను సందర్శించాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- వేములపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



2 లో..





# దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ వేషధారణలో చిన్నారులు...

సోమవారం నుండి ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చిన్నారులను దుర్గదేవి తొమ్మిది అవతారాల రూపంలో అలంకరించారు. అవతారాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించగా, చిన్నారుల వేషధారణలు ఆకట్టుకు న్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ ( ఎం) సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)

# నేటి నుంచి దసరా సెలవులు

- స్కూళ్లకు 13 రోజులు ప్రకటించిన విద్యాశాఖ
- జూనియర్ కాలేజీలకు 28 నుంచి అక్టోబర్ 5 వరకు

హాలియా,సెప్టెంబర్20(ప్రజా జ్యోతి) : తెలంగాణలోని స్కూళ్లకు దసరా సెలవులు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు 13 రోజులు దసరా సెలవులను విద్యాశాఖ ప్రకటించింది. విద్యాశాఖ క్యాలెండర్ ప్రకారం.. బతుకమ్మ పండుగ తో ప్రారంభమయి సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు 13 రోజుల పాటు సెలవులు ఉండనున్నాయి. బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా ఈ సెలవులు ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీంతోపాటు అక్టోబర్ 4న తిరిగి స్కూళ్లను తెరవనున్నారు. అయితే 5వ తేదీ ఆదివారం కావడంతో 6వ తేదీన స్కూళ్లను తెరిచే అవకాశం కనిపిస్తోంది.



# ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ

## - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

5 లో..

ప్రకృతిని పూజించే గొప్ప తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ అర్ ) అన్నారు. ఆదివారం నుండి పాఠశాలలకు దసరా పండుగ సెలవులు మొదలు కావడంతో శనివారం నాడు పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. శ్రీ సాయి టెక్నో స్కూల్, సెయింట్ జోన్స్ హై స్కూల్, శిష్యా పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొని చిన్నారులతో కలిసి నృత్యం చేశారు.

# హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. విజయసేనారెడ్డిని కలిసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ





**నల్గొండ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జ్యుడిషియల్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ లో పాల్గొనే నిమిత్తం నల్గొండ జిల్లాకు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. విజయసేనారెడ్డిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ శనివారం కోర్టు ఆవరణలో ఉన్న అతిథి గృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై జిల్లా కలెక్టర్, హైకోర్టు జడ్జిలు చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,డిఎస్పి శివరాం రెడ్డి, తహసిల్దార్ పరశురాం ఉన్నారు.

# ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ముట్టడి

**మఠంపల్లి సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి**

మఠంపల్లి మండల కేంద్రంలోని కొన్ని గ్రామపంచాయతీ కార్యాలయ ముట్టడి కార్యక్రమంఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో వృద్ధులు,వికలాంగులు,వితంతువులు,ఒంటరి మహిళలు, గీత, బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు రూ 4000/- పెంచాలని పూర్తి కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15000/- ఇవ్వాలని రూ 2000/- ఉన్న పెన్షన్ రూ 4000/- మరియు రూ 4000/- ఉన్న పెన్షన్ ను రూ 6000/- చేస్తానన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని అలాగే కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలనీ ఇతర అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలాన్ని ముట్టడించి గ్రామ పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు, అన్ని గ్రామాల విహెచ్పిఎస్ అధ్యక్షులు,అన్ని ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు,వృద్దులు వితంతువులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలి





**వైరల్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారిని నిరంతరం పరీక్షిస్తూ వారికి నయమయ్యే విధంగా చికిత్స అందించాలి**

**డాక్టర్లు వారి పరిధిలోని అంగన్వాడీలు, ప్రాథమిక పాఠశాలలు, హాస్టళ్లను సందర్శించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**వేములపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**నల్గొండ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు తప్పనిసరిగా వారి పరిధిలోని అంగన్వాడీలు, ప్రాథమిక పాఠశాలలు, హాస్టళ్లను సందర్శించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం ఆమె నల్గొండ జిల్లా, వేములపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి హెచ్ సి డాక్టర్లు ఆర్ బి ఎస్ కే బృందాలతో కలిసి అంగన్వాడీలు, పాఠశాలల విద్యార్థుల ఆరోగ్య పరీక్షలకు వెళ్లిన సందర్భంగా మెరుగైన చికిత్స కోసం విద్యార్థులను పై ఆసుపత్రులకు రెఫరల్ చేయవలసి వస్తే ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులకు పంపించాలని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలన్నింటిని రిజిస్టర్ లో నిర్వహించాలని తెలిపారు. ఆర్ బి ఎస్ కే బృందాలు విద్యార్థులకు నిర్వహించే ఆరోగ్య పరీక్షలలో భాగంగా ప్రభుత్వం ద్వారా జారీ చేసిన ప్రొఫార్మాలు, నివేదికలలో అన్ని విషయాలు పొందుపరచాలని అన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని,వైరల్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారిని నిరంతరం పరీక్షిస్తూ వారికి నయమయ్యే విధంగా చికిత్స అందించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వేములపల్లి కేజీబీవీని ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. కాగా ఆదివారం నుండి పాఠశాలలకు దసరా సెలవులు ఇచ్చినందున విద్యార్థులను తీసుకువెళ్లేందుకు వారి తల్లిదండ్రులు పాఠశాలకు రాగా, జిల్లా కలెక్టర్ విద్యార్థినిల తల్లిదండ్రులతో మాట్లాడారు. భోజనం, చదువు ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని ఎస్ ఓ కు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుచరిత, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, తదితరులు ఉన్నారు.

# నిరుపేద కుటుంబంలో జన్మించి... ఎంబిబిఎస్ సీటు సాధించిన రమావత్ లచ్చిరాం

## -ఉన్నత విద్య కోసం దాతల సహకారం కోసం ఎదురు చూపు

## -ఖర్చులకు డబ్బు లేక అల్లాడుతున్న తల్లిదండ్రులు

**నిడమానూరు, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):**

నిరుపేద కుటుంబంలో జన్మించిన విద్యార్థి రమావత్ లచ్చిరాం మొదటి ప్రయత్నంలోనే ఎంబిబిఎస్ సీటు సాధించి ఈ ఘనత సాధించాడు.డాక్టర్ కావాలనేదే అతని లక్ష్యం. చిన్నప్పటి నుంచి ఎవరు అడిగినా డాక్టర్ అవుతానంటూ చెప్పేవాడు. చిన్నప్పటి నుంచి చదువులో చురుగ్గా ఉంటూ అన్నింట్లోనూ మంచి ఫలితాలు సాధించాడు. చివరగా తాను అనుకున్న లక్ష్యానికి చేరువైయ్యాడు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో తిరుమలగిరి(సాగర్) మండలం ఎర్రచెరువు తండా చెందిన రామావత్ జైరాం రెండో కుమారుడు రామావత్ లచ్చిరాం ప్రభుత్వం మెడికల్ సైన్స్ రామగుండంలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. నీట్‌లో ఉత్తమ ర్యాంకుతో ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థిని చదువుకు ఆర్థిక అవసరాలు ఆటంకాలుగా మారాయి.నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి ఆ ఘనత సాధించాడు. ప్రభుత్వ గురుకుల విద్యాలయాల్లోనే చదువుతూ పాఠశాల, కళాశాల విద్యను పూర్తి చేశాడు.ప్రస్తుతం తనకెంతో ఇష్టమైన వైద్య కళాశాలలో సీటు సాధించినా, వైద్య విద్య చదువుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డొస్తున్నాయి. రోజూ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న అతని తల్లిదండ్రులు తమ కుమారుడి వైద్య విద్యకు సాయం అందించాలంటూ అర్థిస్తున్నారు.ఎర్ర చెరువు తండా చెందిన రామావత్ జైరాం రెండో కుమారుడు రామావత్ లచ్చిరాం చిన్నతనం నుంచి ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదువుకున్న లచ్చిరాం ఇప్పుడు హాస్టల్ ఫీజు, మెస్ చార్జీలు వంటి ఖర్చులు తలకు మించిన భారంగా మారాయి. నిరుపేద కుటుంబానికి చెందిన తల్లిదండ్రులు ట్యూషన్ ఫీజు వరకు చెల్లించగలిగినా మిగతా ఖర్చులకు ఆర్థిక పరిస్థితి సహకరించక కుమిలిపోతూ.. దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నారు. తిరుమలగిరి సాగర్ మండలం ఎర్ర చెరువు తండా గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన లచ్చిరాం మొదటి ప్రయత్నంలోనే నీట్‌లో మంచి ర్యాంక్ తెచ్చుకుని మెడిసిన్‌లో సీటు సాధించాడు. తల్లితండ్రులు ఇద్దరు వ్యవసాయం పనులు చేసుకుంటూ చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు.



# చండూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో కోర్టు ఏర్పాటు చేయాలి



చండూరు సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)

మునుగోడు నియోజకవర్గం చండూరు లో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని సీనియర్ న్యాయవాది మునగాల నారాయణరావు ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు నల్లగొండ అడ్మినిస్ట్రేటివ్ జడ్జి (పోర్టు పోలియో జడ్జి) విజయసేన్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జిగా విధులు నిర్వహిస్తున్న బి. విజయ్ సేన్ రెడ్డి ఇటీవల నల్లగొండ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జిగా బాధ్యతలు తీసుకొని శనివారం మొదటిసారి నల్లగొండ కోర్టుకు విచ్చేసిన సందర్భంగా మునుగోడు ప్రాంతం న్యాయవాదులు అందరూ కలిసి చండూరులో కోర్టు ఏర్పాటు యొక్క ప్రాముఖ్యతను వివరించి మంజూరు చేయవలసిందిగా కోరారు. అందుకు హైకోర్టు జడ్జి సానుకూలంగా స్పందించినట్లు తెలియజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో గుర్రం వెంకట్ రెడ్డి, బార్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి గిరి లింగయ్య గౌడ్, బార్ అసోసియేషన్ సాంస్కృతిక కార్యదర్శి బొమ్మరబోయిన వెంకన్న, డోలే నర్సాజి, ఆవుల ప్రేమ్ సుందర్, మామిడి ప్రమీల, గంజి వెంకటేశ్వర్లు, భువనగిరి రవి, బరిగల నగేష్, అయితగోని లాలయ్య గౌడ్, మోర ప్రవీణ్ కుమార్, బొమ్మరబోయిన కిరణ్, దువ్వ గీత, ఏలే వెంకటేశ్వర్లు, బొబ్బల స్వామినాథ్, గండూరి వెంకటేశ్వర్లు, జాల సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు.

# బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు ఘనంగా బతుకమ్మ సంబరాలు



ఆత్మకూర్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)

మండలంలోని బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బతుకమ్మ సంబరాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందంగా జరుపుకున్నారు. పూలతో బతుకమ్మలను అలంకరించి, సంప్రదాయ గీతాల మధ్య విద్యార్థినులు ఆడిపాడుతూ పండుగను ఉత్సాహంగా జరిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పావని కోటేశ్వరి పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ మన తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే ప్రత్యేకమైన పండుగ. చిన్నారులు సంప్రదాయాలను తెలుసుకోవడం ఎంతో అవసరం" అని తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు పండుగల్లో చురుకుగా పాల్గొని సాంస్కృతిక విలువలను కొనసాగించాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన బతుకమ్మలు, కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రాంగణం పూల పరిమళాలతో, పిల్లల సందడితో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నారులు పాల్గొన్నారు.



# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

## ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు



నాంపల్లి, సెప్టెంబర్,20(ప్రజా జ్యోతి)

:ముందస్తు బతుకమ్మ సంబరాలను నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థల్లో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు గౌరీ దేవికి పూలమాలలు వేసి, పూజలు చేసి బతుకమ్మ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి మరియు సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఈ పండుగను తెలంగాణ ఆడపడుచులు వారి పుట్టింటిలో ఘనంగా జరుపుకుంటారని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ,బంధాలు మరియు అనుబంధాలను గుర్తు చేసుకుంటూ ఆడపడుచులు తొమ్మిది రోజులపాటు పూలతో గౌరీదేవిని పూజిస్తారని, మహాలయ అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమై చివరి రోజు సద్దుల బతుకమ్మగా ముగుస్తుందని తెలిపారు. విద్యార్థినులు మహిళా ఉపాధ్యాయులు సాంప్రదాయ వస్త్రధారణతో, పూలతో అలంకరించుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రంగురంగుల బతుకమ్మలతో పాటలు పాడుతూ, నృత్యాలు చేశారు. బతుకమ్మ పండుగ పర్యావరణాన్ని ఆదరించే ఆచారానికి ప్రతీక అని పేర్కొన్నారు. సత్యం చెడుపై గెలిచే విజయదశమి సందేశం చక్కగా వివరించారు. గౌరీ మాత వేషధారణలో ఉన్న చిన్నారులు ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దు



నాంపల్లి, సెప్టెంబర్,20(ప్రజా జ్యోతి,):

విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దని నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంధం మోహన్ రావు పేర్కొన్నారు. శనివారం కళాశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టూడెంట్ కౌన్సిలింగ్ గదిని రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు చదువు, పరీక్షల పట్ల ఎటువంటి ఒత్తిడికి గురి కావద్దని... ప్రశాంత వాతావరణంలో చదువులు కొనసాగించాలని ఆయన సూచించారు. విద్యార్థులు తమకు ఏమైనా సమస్యలు ఉత్పన్నం అయితే స్టూడెంట్ కౌన్సిలర్ల దృష్టికి తీసుకురావాలని, లేదా విద్యార్థుల కోసం ఇంటర్మీడియట్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టెలీమానస్ 14416 ను సంప్రదించవచ్చన్నారు. చదువు పట్ల భయాందోళనకు గురయ్యే విద్యార్థులు కౌన్సిలర్లను సంప్రదించాలన్నారు. విద్యార్థులు ప్రతి రోజు కళాశాలకు హాజరై తమ భవిష్యత్తు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్లు రజనీకాంత్, సృజన్ కుమార్, అధ్యాపకులు వెంకన్న, శ్రీనివాస్, ముత్యాలు, శిరీష, సైదయ్య, బ్రహ్మచారి , మహేశ్వర్ రెడ్డి , లోకేష్, మధుసూదన్, రజియా బేగం, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియాను పక్కదారి పట్టిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## రైల్వే వ్యాగిన్ దారి మళ్లించిన జానా తనయులు

## లారీ యూరియా దారి మళ్లించి, పరిహారంగా రెండు కోట్లు ఇచ్చిన మిర్యాలగూడ ఎమ్మెల్యే

## – జిల్లా బిజెపి అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 20,( ప్రజాజ్యోతి ):

యూరియా ని పక్కదారి పట్టించి, ఎక్కువ ధరకు విక్రయించి సొమ్ము చేసుకుంటూ,కమిషన్లను ఢిల్లీకి మూటలు మోస్తున్నారంటూ బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఆరోపించారు. శనివారం మిర్యాలగూడ బిజెపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు యూరియా పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగావిఫలమైందన్నారు. జానారెడ్డి తనయులైన ఎంపి రఘువీర్, ఎమ్మెల్యే జయవీర్ లు గూడ్స్ ట్రైన్ లో వచ్చిన యూరియా ను దారి మళ్లించి నాగార్జునసాగర్ కు తీసుకువెళ్లారని ఆరోపించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి లారీ యూరియాను పక్కదారి పట్టించారని, ఆ విషయం బయటపడటంతో దానిని కప్పిపుచ్చుకునేందుకే ముఖ్యమంత్రికి రెండు కోట్ల రూపాయలు అందజేశారని ఆరోపించారు. ఈ సంఘటనకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేత రాజీనామా చేయించాలని, నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి సర్కార్ 266 రూపాయలకు అందిస్తున్న యూరియాను,అక్రమంగా పక్కదారి పట్టించి 500నుండి 600 రూపాయలకు అమ్ముకుంటున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యూరియా పై దాదాపు 200 కోట్లు పక్కదారి పట్టించి, ఆ సొమ్మును ఢిల్లీకి మూటలుగా తరలిస్తున్నారన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 11 స్థానాలు గెలిచిన కాంగ్రెస్ అక్రమాలకు, కుంభకోణాలకు అడ్డాగా నల్గొండ జిల్లా నుతయారు చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి,ఢిల్లీకి మూటలు మూటలు మోసేందుకేకుంభకోణాలకుపాల్పడుతున్నారన్నారు .మిర్యాలగూడను కమిషన్ హబ్బుగా ఏర్పాటు చేసుకొని ఎమ్మెల్యే, మంత్రులు అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. జిల్లాలో ఎక్కడ చూసినా దోపిడీ జరుగుతుందన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు, నియోజకవర్గ ఇన్చార్జి సాధినేని శ్రీనివాసరావు మిర్యాలగూడ మున్సిపాలిటీలో 70 లక్షలు మొక్కల పేరిట పక్కదారి పట్టించారని దానిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కనపర్తి సత్యప్రసాద్, నియోజకవర్గ కన్వీనర్ సజ్జల నాగిరెడ్డి, సీనియర్ నాయకుడు బంటు సైదులు,ఎడ్ల రమేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర కోశాధికారి అశోక్ రెడ్డి, జువ్వాది సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్ రెడ్డి,మూల రాజిరెడ్డి, పెదమం భరత్, చిల్లంచర్ల అభి, జానకిరామ్ రెడ్డి, భాష కొంగర వెంకటరమణ పాల్గొన్నారు.



# గోపి పార్థివదేహాన్ని నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





**మల్లేపల్లి, సెప్టెంబర్ 20,(ప్రజాజ్యోతి)**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మాజీ ఎంపిటిసి చేరుపల్లి కైలాసం కుమారుడు చేరిపల్లి గోపి అనారోగ్యంతో శుక్రవారం రోజున సాయంత్రం మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఉదయం వారి నివాసంలో పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు... ఈ కార్యక్రమంలో నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ యం.ఏ సిరాజ్ ఖాన్,పిఏసీఎస్ చైర్మన్ డా. దూదిపాల వేణుధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, ఎస్సి సెల్ నాయకులు వస్కుల బక్కలయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.ఏ ఖైజర్ ఖాన్,పిఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్,బొడిగే శంకర్ గౌడ్,కోట్ల జగదీశ్,బూడిద మల్లేష్,నజీర్ మౌలానా,సుఖ్య నాయక్, తోటపల్లి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పసునూరు మోడల్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు



**నాగారం సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని పసునూరు లో గల తెలంగాణ మోడల్ స్కూల్లో శనివారం నాడు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు గారు మాట్లాడుతూ బతుకమ్మ మన తెలంగాణ సంస్కృతిని సంప్రదాయాన్ని వైభవాన్ని పెంపొందించేటువంటి పండుగ, బతుకమ్మ ముఖ్యంగా ప్రకృతిని ఆరాధించడం జరుగుతుంది, ఈ సందర్భంగా ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ సెకండియర్ వరకు ప్రతి తరగతి నుండి విద్యార్థులు బతుకమ్మలు చేసి బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల పాటలు నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు బాలరాజు సోమసుందర్ రవి లింగరాజు కృష్ణ నాగరాజు నాగరాజు విజయలక్ష్మి సాధన రాధా హసీనా సుమారాణి మహేష్ లింగయ్య వీరన్న నరేష్ అశోక్ సాయిరాం తిరుమల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు

**మోతె సెప్టెంబర్ 20( ప్రజా జ్యోతి )**

దసరా సెలవులు ప్రారంభం కానున్న వేళ మోతె మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మోతె అన్నారిగూడెం,రావిపహాడ్,కరక్కాయలగూడెం,కొత్తగూడెం,నామవరం,హుస్సేనబాద్ తదితర పాఠశాలలు పూల పండుగతో కళకళలాడాయి. తెలంగాణ సాంస్కృతిక చిహ్నమైన బతుకమ్మ పండుగను పురస్కరించుకొని శనివారం ప్రతి పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యా




యులు కలిసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచే



చిన్నారులు వివిధ రంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి పాఠశాల ప్రాంగణంలో వలయాలుగా తిరుగుతూ జానపద గీతాలు పాడారు. ఆటపాటలతో, సాంప్రదాయ నృత్యాలతో ప్రాంగణం సందడిగా మారింది. బతుకమ్మ ప్రాధాన్యం, తెలంగాణ సాంస్కృతిక వారసత్వం గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. చివరగా అందరికీ స్వీట్లు పంచి ఆనందాన్ని పంచుకున్నారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు

**చిట్యాల సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):**





చిట్యాల మండలం, ఉరుమడ్ల గ్రామంలో ని ప్రగతి మరియు సాయి విద్యా నీకేతన్ పాఠశాల లో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి అనంతరం వివిధ పాటలతొ ఆనందంగా నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు మారుపేరు బతుకమ్మ తీరక పూలతో బతుకమ్మను తయారుచేసి బతుకమ్మ పండుగను చేసుకోవడం మహిళలకు ఆనవాయితీ అని తెలిపారు. ఈ కార్యక్రమమం లో పాఠశాల వ్యవహారకర్త గుత్తా మహేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పంతంగి నర్సింహ, జనార్ధన్, శేఖర్, రఫీక్, హంస శ్రీ, నిర్మల, ధనలక్ష్మి,నాగమణి, గాయత్రి, మౌనిక, ఉష,శైలజ, సుష్మా, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)**



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగా అని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్/గర్ల్స్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పుల్లూరి వెంకట నారాయణ అన్నారు. శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలను పాఠశాల/కళాశాల ఆవరణంలో విద్యార్థినిలతో కలిసి నిర్వహించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పువ్వుల పండుగా కేవలం తెలంగాణలో మాత్రమే ఉందని, తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో దేవతలను కొలిచే ప్రత్యేక సంస్కృతి తెలంగాణ ఆడపడచుల గొప్పతనమన్నారు. ప్రకృతి తో ముడిపడి ఉన్న గొప్ప సంస్కృతి కేవలం తెలంగాణ లోనే ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు తయారు చేసిన బతుకమ్మలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జ్ బోయినపల్లి గోవర్ధన్,ఉపాధ్యాయులు రాయుడు, కన్నయ్య, రవీందర్ నాయక్,ఆంజనేయులు, దుర్గా ప్రసాద్, వెంకటరెడ్డి, రూబెన్, విజయ్, వెంకటేష్, సుజాత, బ్రాహ్మణి, రెహానా, శాంత కుమారి, విద్యార్థినీలు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

**హాలియా,సెప్టెంబర్20( ప్రజా జ్యోతి )**

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఆలీ నగర్ వద్ద సుమారు రూ.6 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన అంగన్వాడి భవన కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హులకు అందజేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రూ.500 కు గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు రూ10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకం ఒకే విడతలో రెండు లక్షల రూపాయల వరకు రైతులకు రుణమాఫీ తదితర పథకాలు ప్రజా దరుణ పొందాయని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసేందుకు అంగన్వాడీల్లో ప్రాథమిక విద్య అమలు చేస్తున్నట్టు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంగన్వాడి కేంద్రాల్లో సమస్యలు కూరుకు పోయాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడి కేంద్రాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. చిన్నారులకు అందించే పౌష్టికాహారం పట్ల నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో స్టాల్ ను పరిశీలించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి నరేందర్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,రాజా రమేష్ యాదవ్,పిడి కృష్ణవేణి, కుందూరు రాజేందర్ రెడ్డి, మహమ్మద్ అక్బర్ ఖాన్,లింగాల ప్రభాకర్,సిడిపిఓ ఉదయశ్రీ, సూపర్వైజర్ రమాదేవి,అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఫోటో ఎక్స్పో ఎగ్జిబిషన్ కు తరలి వెళ్లిన ఫోటోగ్రాఫర్లు



**కోదాడ టౌన్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)**

హైదరాబాదులోని గచ్చిబౌలి దగ్గరలో గల నర్సింగీ ఓం కన్వెన్షన్ లో జరుగుతున్న ప్రపంచ స్థాయి ఫోటో ఎక్స్పో ఎగ్జిబిషన్ కు కోదాడ నుండి ఫోటోగ్రాఫర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెండవ రోజు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్, అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రాపత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి కోదాడ ఫోటోగ్రాఫర్ ఎస్ఎస్ శ్రీనివాస్ ఎగ్జిబిషన్ లో వివిధ స్టాల్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు ఎప్పటికప్పుడు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకొ ని వృత్తిపరంగా నైపుణ్యాన్ని పెంచుకొని ముందుకు సాగాలని కోరారు.

# పెండింగ్ కేసులను త్వరితగిన పూర్తి చేయాలి

## హై కోర్టు న్యాయ మూర్తి కె,శరత్



**భువనగిరి,సెప్టెంబర్ 20**

(ప్రజాజ్యోతి)తెలంగాణ,రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, న్యాయమూర్తి మరియు, యాదాద్రి భువనగిరి జిల్లా, అడ్మినిస్ట్రేటివ్ న్యాయ మూర్తి ,జస్టిస్ కె.శరత్ జిల్లాలోని,న్యాయ మూర్తులతో సమావేశాన్ని నిర్వహించి పెండింగు,కేసుల పరిష్కారం తదితర విషయాలపై తగు సూచనలు చేసారు.మరియు నూతన,జిల్లా కోర్టుల నిర్మాణా నికై కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు.జిల్లా కలెక్టర్ యం.హనుమంత రావు డి.సి.పి,అక్షాంశ్ యాదవ్ హైకోర్టు న్యాయ మూర్తిని కలిసి పుష్ప గుచ్చం అందించారు.హైకోర్టు న్యాయ మూర్తితో పాటు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి,ఎ.జయ రాజు మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ముక్తిదాన్యాయ సేవ,అధికార సంస్థ కార్యదర్శి వి.మాధవిలత రామన్నపేట, సీనియర్ సివిల్ జడ్జి సబిత, భువనగిరిఅదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్యాం సుందర్ ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి,ఆర్,అజయ్ కుమార్ చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి,భువనగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జి. స్వాతి,రామన్నపేట ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ఎస్ శిరీష,యాదాద్రి జూనియర్ సివిల్ జడ్జి చండీశ్వరి దేవి పాల్గొన్నారు.



# ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## పలు పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 20,( ప్రజాజ్యోతి ):**

ప్రకృతిని పూజించే గొప్ప తెలంగాణ సాంప్రదాయ పండుగ





బతుకమ్మ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ అర్ ) అన్నారు. ఆదివారం నుండి పాఠశాలలకు దసరా పండుగ సెలవులు మొదలు కావడంతో శనివారం నాడు పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. శ్రీ సాయి టెక్నో స్కూల్, సెయింట్ జోన్స్ హై స్కూల్, శిష్యా పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొని చిన్నారులతో కలిసి నృత్యం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మునగడకు ఉపయోగపడే ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే బతుకమ్మ సంబరాలలో ఆడపడుచుల ందరూ ఆటపాటలతో పాల్గొనాలని అన్నారు. తొమ్మిది





రోజులపాటు జరిగే బతుకమ్మ సంబరాలతో పిల్లలకు మన సాంప్రదాయాలను అర్థమయ్యే విధంగా నేర్పాలన్నారు. కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పాఠశాల యాజమాన్యాలను అభినందించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

**శాస్త్ర స్కూల్లో ఎమ్మెల్సీ :-** పట్టణంలోని శాస్త్ర స్కూల్లో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనం చంద్రశేఖర్, హాసన్ శ్రీధర్ రెడ్డి, పార్సెల్ సింధు, మాజీ కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, వేములపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలికాంతరెడ్డి, కొండా లక్ష్మణ్ గౌడ్, అల్లం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**అభ్యాస్ స్కూల్లో :-** పట్టణంలోని అభ్యాస్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. దుర్గ నవరాత్రుల విశిష్టతను తెలిపేలా చిన్నారులు అమ్మవారి వేషధారణలతో చక్కటి ప్రదర్శన చేశారు. స్కూల్ డైరెక్టర్ వంగాల నిరంజన్ రెడ్డి, పుష్పలత, ప్రిన్సిపాల్ ఫర్హీన్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి వినతి పత్రం అందజేత....

**.మోతె సెప్టెంబర్20( ప్రజా జ్యోతి ):**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థకు అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి బైరుపంగు, విజయ్ కుమార్, గురిజాల వెంకన్న ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం కూడా విజయవంతం చేయడం జరిగింది. పంచాయతీ కార్యదర్శి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి వి హెచ్ పి ఎస్ నాయకులు జంజీరాల సుధాకర్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండల్, దుర్గయ్య, శ్రీనివాసరెడ్డి, ఉదయ్ కుమార్ భద్రారెడ్డి, మోహన్ రెడ్డి,సుదీర్ పుల్లయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ఆలేరు మలిదశ తెలంగాణ ఉద్యమకారుల ఘన స్వాగతం



ఆలేరు, సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):తెలంగాణ రాజధాని హైదరాబాదు నుండి రాష్ట్రంలోని 584 మండలాల బస్సు యాత్రలో పాల్గొంటున్న మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు ఆలేరు పట్టణంలో ఉద్యమకారులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మలిదశ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు చామ శ్రీనివాస్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఏమీ చేయలేదు. నేటి ప్రభుత్వం ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తామని ఎన్నికల హామీల్లో పేర్కొంది. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, తెలంగాణ స్వతంత్ర సమరయోధులుగా గుర్తింపు, పెన్షన్, హెల్త్ కార్డు తదితర హామీలను నెరవేర్చాలి. రాష్ట్రంలోని 584 మండలాల ఉద్యమకారులను ఐక్యం చేస్తూ ఈ బస్సు యాత్ర కొనసాగుతోంది. ఈ ఐక్యతలో భాగంగానే ఆలేరు నియోజకవర్గ కేంద్రానికి వచ్చాం అన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

## జీఆర్ వివేకవాణి హైస్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):**



తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ అని జీఆర్ వివేకవాణి విద్యా మందిర్ హైస్కూల్ కరస్పాండెంట్ గుడిమళ్ల సంతోష్, ప్రిన్సిపాల్ గుడిమళ్ల స్వప్న అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల జీఆర్ వివేకవాణి విద్యా మందిర్ హైస్కూల్ లో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో విద్యార్థినిలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి చేసిన కోలాటాలు,నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా తమ పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దం బతుకమ్మ సంబరాలని అన్నారు.బతుకునిచ్చే అమ్మ బతుకమ్మ అని కొనియాడారు.తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు.తెలంగాణ ఆడపడుచులు అందరూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా సంతోషంగా జరుపుకునే పెద్ద పండుగ బతుకమ్మ అని అన్నారు.విద్యార్థులు మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ లు ప్రభుత్వం అందించే ఉచిత పదకాలకు దరఖాస్తు చేసుకోండి

**మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఇంచార్జ్ సాహితీ**



**భువనగిరి,సెప్టెంబర్ 20**

(ప్రజాజ్యోతి)తెలంగాణ ప్రభుత్వం మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారామైనారిటీల అభ్యున్నతి,కోసం రెండు కొత్త పథకాలను ప్రారంభించిందని ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారి పి,సాహితీ తెలిపారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన వితంతువులు,విడాకులు పొందినవారు,అనాథలు అవివాహిత,మహిళలకు చిన్న వ్యాపారాల కోసం ఒక్కొక్కరికి ?50,000 సాయం.రేవంతన్నా కా సహారా మిస్కీన్ల కోసం ఫఖీర్,దుదేకుల వర్గాలకు,మోపెడ్ వాహనాల కోసం ,ఒక్కొక్కరికి ?1.00 లక్ష గ్రాంట్ ను కేటాయించడం జరిగిందన్నారు.కావున అర్హత కలిగిన మైనారిటీ మహిళలు, ఫఖీర్,దూదేకుల వారు తమ ఆన్ లైన్.రిజిస్ట్రేషన్ల వివరాలు ప్రారంభం,19-09-2025 చివరి తేదీ,06-10-2025 ఉంటుందని తెలిపారు. అదే విధంగా ఆఫ్లైన్ దరఖాస్తులు పరిగణలోకి తీసుకోబడవని అన్నారు.దరఖాస్తులను ఆన్లైన్ %స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర. అఅ%)వెబ్ సైట్ ద్వారా సమర్పించాలని సూచించారు. ఆన్ లైన్ దరఖాస్తులు సమర్పించడానికి వచ్చేనెల 6 న చివరి తేదీ అని తెలిపారు ఈ సదవకాశాన్ని మైనారిటీ మహిళలు, ఫఖీర్, దుదేకుల, వారు సద్వీని యోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని,వివరాలకు మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి, కలెక్టరేట్ కాంప్లెక్స్) లో సంప్రదించాలని కోరారు.

# ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**చండూరు సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి)**

మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యాలయాల ముట్టడిలో భాగంగా నల్లగొండ జిల్లా చండూరు మండలంలోని గుంధ్రపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద చేయుత పెన్షన్ దారులతో మహాధర్నాను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ మాట్లాడుతూ వికలాంగులకు రూ 6000 పెన్షన్లు పెంచాలని, వృద్దులు,వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారులకు రూ 4వేలకు పెంచాలని అలాగే కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పెన్షన్ల పెంచుతామని రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని అన్నారు.ఇప్పటికే ఆంధ్ర ప్రదేశ్ లో వికలాంగులకు రూ 6000 వృద్దులు వితంతువులతో పాటు ఇతరులకు రూ 4000 ఇస్తున్నారని అన్నారు.రేవంత్ రెడ్డి ఇకనైనా




మేల్కొని తక్షణమే పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు.లేని యెడల 55 లక్షల మంది పెన్షన్ దారులు కాంగ్రెస్ కు దూరం అవుతారని హెచ్చరించారు. ధర్నా అనంతరం పెన్షన్ దారులు గ్రామపంచాయతీ సెక్రెటరీ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు ఆకారపు యేసు మాదిగ పాల్గొన్నారు.ఈనెల 23న మునుగోడులో జరుగు పెన్షన్ దారుల సన్నాహక సభకు తరలిరావాలని కోరడం జరిగింది.

# ఇండియన్ గ్లోబల్ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):**



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ లో గల ఇండియన్ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ పేర్ల రమేష్ అన్నారు.శనివారం ఆ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని పూజించే గొప్ప సంప్రదాయం తెలంగాణ సొంతమని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలను పూజిస్తామని తెలిపారు. తెలంగాణ ఆడపడచులు అందరూ సంతోషంగా జరుపుకునే పెద్దపండుగ బతు కమ్మ అన్నారు.బతుకమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి బతుకమ్మ పాట లను ఆలపిస్తూ ఆడిపాడారు.ఈ కార్యక్రమంలో టీచర్లు అరుణ,దీప్తి, హాసియా,స్వప్న రేణుక,భాస్కర్, శ్రీకాంత్,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# జీనియస్ పాఠశాల లో బతుకమ్మ సంబరాలు

**ముఖ్య అతిథిగా హాజరైన జాగృతి విద్యాసంస్థల చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి**

**భువనగిరి,సెప్టెంబర్ 20**





(ప్రజాజ్యోతి)తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతి కైనా,బతుకమ్మ పండుగ సంబరాలు శనివారం స్థానిక జీనియస్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా విద్యార్థులు,రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి వాటిని ఒకచోట పెట్టి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలు ఘనంగా,నిర్వహించారు. అదేవిధంగా రావణాసుర వద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో చిన్నారులు ధరించిన వివిధ వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్,బొజ్జ సూర్య నారాయణ రెడ్డి చైర్మన్ పడాల శ్రీనివాస్ డైరెక్టర్ తోట,శ్రీధర్ ప్రిన్సిపాల్ బి స్వర్ణలత వైస్ ప్రిన్సిపల్ దిలీప్ కుమార్ ఏఒ గొపగోని రవి మరియు,పిఈటిలు కొండ్రెడ్డి శ్రీకాంత్ రమేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కొలనుపాక గౌడ సంఘం అధ్యక్షుడిగా మాసాపేట రాజు గౌడ్ ఏకగ్రీవం .. ఎన్నికైన సభ్యులు

ఆలేరు, సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):ఆలేరు మండలంలోని కొలనుపాక గౌడ సంఘం అధ్యక్షుడిగా మాసాపేట రాజు గౌడ్ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేసి మరింత బలపర్చాలని అన్నారు. సోమవారం జరిగిన ఈ సమావేశంలో సంఘ నాయకులు బైరీ రమేష్ గౌడ్, దూడల రమేష్ గౌడ్, కుమ్మరిండ్ల అంజయ్య గౌడ్, మిట్టపల్లి చంద్రమౌళి గౌడ్, బొమ్మెన ఉప్పలయ్య గౌడ్, బైరి పాపారాజ గౌడ్, బైరి బిక్షపతి గౌడ్, బైరి ఆనందం గౌడ్, కుమ్మరిండ్ల సోమేశ్ గౌడ్, బైరి అమృతం గౌడ్, గడ్డమీది రాజు గౌడ్, బైరీ కాలేంధర్ గౌడ్, కోటగిరి కృష్ణ గౌడ్, మడిపల్లి నర్సింలు, మిట్టపల్లి పాండు, మాసాపేట నరేందర్ గౌడ్, అబ్బ గోనీ ప్రభాకర్, పంజాల బాలరాజు, మిట్టపల్లి సుభాష్, ఆరె అశోక్, నల్లగోని బలరాం, శ్రీను, మిట్టపల్లి భాస్కర్, నల్లవాల చంద్రమౌళి, రామకృష్ణ, సురేష్, రాజు, సాగర్, సందీప్, చిన్న బాలయ్య, శేఖర్, ఎల్లేష్, శ్రీధర్, రమేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగుల పెన్షన్ పెంపు కోసం ఆలేరు మండలంలో నిరసన

**ఆలేరు, సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):**

గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే దివ్యాంగులకు పింఛను పెంచుతామని ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని విహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం మండలంలోని పలు గ్రామాలలో వికలాంగుల పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ నిరసనలు వ్యక్తం చేశారు . గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ అమలు చేయాలని మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మంతపురి, ఆలేరు వార్డు ఆఫీస్, కొలనుపాక, మందనపల్లి, టంగుటూరు, శారాజీ పేట గ్రామపంచాయితీల వద్ద విహెచ్పిఎస్, ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ కందుల నర్సింగ్ రావ్ మాదిగ, విహెచ్పిఎస్



మండల కన్వీనర్ జలపు సిద్ధారెడ్డి, గంధమల్ల భుజంగా రావ్, గ్యార ఎల్లయ్య, కొల్లూరి రవి, పంగ దశరథ, పంగ కిషన్, గ్యార బిక్షపతి మాదిగ, కందుల రాజు మాదిగ, గ్యార మధు మాదిగ, ఎల్దండ ఎల్లయ్య, బొల్లం నర్సయ్య, కందుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# గీతా కార్మిక సంఘం మహాసభను జయప్రదం చేయండి



**హాలియా,సెప్టెంబర్20(ప్రజా జ్యోతి) :**

ఈ నెల 25 హాలియా పట్టణంలో జరిగే మండల మహాసభను జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు కాసాని సత్తయ్య గౌడ్ అన్నారు.శనివారం హాలియా పట్టణంలో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని అన్నారు. ఈ వృత్తిలో ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయని వాటి నివారణకై ప్రతి గ్రామంలో అర్హులైన గీతా కార్మికులకు సేఫ్టీ కిట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చోగోని సీతారాములు, జిల్లా ఉపాధ్యక్షులు వేములకొండ పుల్లయ్య,నూతన గ్రామ సొసైటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు....



**మోతె సెప్టెంబర్ 20( ప్రజా జ్యోతి )**

సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రంలోని శ్రీ శాంతినికేతన్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో నందు బతుకమ్మ సంబరాలు చేసి ఘనంగా ఆటపాటనృత్యాలత ో,బతుకమ్మను సాగనంపారు. ఇట్టి కార్యక్రమంలో కరస్పాండెంట్ దోసపాటి యల్లయ్య డైరెక్టర్ ఉప్పుల ఉప్పయ్య ప్రిన్సిపాల్ దోసపాటి గోవర్ధన్ మరియు ఉపాధ్యాయులు రాధిక, సరిత,సుజాత,హామీద,సాధిక గోపీచంద్, రాజేశ్వరి, పరజన, వసంత,పిచ్చయ్య,రమేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు



రామన్నపేట, సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి మండల పరిధిలోని తెలంగాణ గురుకుల పాఠశాల నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం, పాఠశాల ప్రిన్సిపాల్ రాజా సమక్షంలో మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ పాఠశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేసి, విద్యార్థులకి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్దులకి కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు మౌలిక సదుపాయాలను పరిశీలించి, వారితో కలిసి మధ్యాహ్నా భోజన సదుపాయం పరిశీలించి, విద్యార్దులు దసరా సెలవుల సందర్బంగా ఇంటికి వెళ్ళిన క్రమంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# వెయ్యేళ్ల బతుకమ్మ చరిత్ర మీకు తెలుసా?

**గుండాల సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):**

పూలనే దేవుళ్లుగా కొలిచే పండగ బతుకమ్మ. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ నిలుస్తోంది. ప్రతి ఏడాది భాద్రపద అమావాస్య మొదలు ఆశ్వియుజ శుక్ల అష్టమి వరకు తొమ్మిది రోజులు ఈ పండుగను జరుపుకుంటారు. బతుకమ్మ చరిత్ర తెలుసుకుందాం పదండీ..బతుకమ్మ పండుగ చరిత్ర సుమారు వెయ్యేళ్ల క్రితం నాటిది, దీనికి సంబంధించిన అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. “బతుకమ్మ” అంటే “జీవితాన్ని ఆహ్వానించు” అని అర్థం. ఇది తెలంగాణకు ప్రత్యేకమైన పండుగ, ముఖ్యంగా స్త్రీలచే జరుపుకోబడుతుంది. ఈ పండుగలో పార్వతి దేవి (గౌరీదేవి)ని పూజిస్తారు, ప్రకృతిని గౌరవిస్తారు మరియు భూమి, నీటితో మానవుల సంబంధాన్ని జరుపుకుంటారు.

బతుకమ్మ చరిత్ర మరియు పుట్టుక:

వేల సంవత్సరాల చరిత్ర: తెలంగాణ ప్రజలు సుమారు వెయ్యేళ్ల నుంచి బతుకమ్మ పండుగను జరుపుకుంటున్నారు. “బతుకమ్మ” అనే పేరు “బృహదమ్మ” నుండి వచ్చిందని ఒక నమ్మకం ఉంది. మరో కథనం ప్రకారం, ఇది “జీవితాన్ని ఆహ్వానించు” అనే అర్థాన్ని సూచిస్తుంది.బతుకమ్మ పండుగ వెనుక అనేక పురాణ కథలు ప్రచారంలో ఉన్నాయి. ఈ పండుగ ఒక క్వీన్ నుండి ఉద్భవించిందని నమ్ముతారు.

## పండుగ ప్రాముఖ్యత:

తెలంగాణ సంస్కృతికి ప్రతీక: బతుకమ్మ తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది.

స్త్రీల పండుగ: ఇది ప్రధానంగా స్త్రీలచే జరుపుకోబడే పండుగ, స్త్రీ శక్తిని, మాతృత్వాన్ని గౌరవిస్తుంది.

ప్రకృతితో అనుబంధం: ఈ పండుగ భూమి, నీరు, మానవుల మధ్య ఉన్న లోతైన సంబంధాన్ని వివరిస్తుంది.

వ్యవసాయంతో ఇది పంటల దాతృత్వానికి, ఆదాయానికి పార్వతి దేవిని కృతజ్ఞతతో కొలుస్తూ, తదుపరి సంవత్సరానికి ఆమె ఆశీర్వాదం కోరుతూ జరుపుకునే పండుగ.

బతుకమ్మ పండుగ
జరుపుకునే విధానం:

మహాలయ అమావాస్య నుండి ప్రారంభమై, 9 రోజుల పాటు పండుగను జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులలో, మహిళలు పూలతో బతుకమ్మను (పూల గుట్టను) అందంగా పేర్చి, గౌరమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు. పండుగ చివరి రోజున, “సద్దుల బతుకమ్మ” నాడు, బతుకమ్మను ఊరేగించి, లయబద్ధమైన డప్పు వాయిద్యాల నడుమ చెరువులో నిమజ్జనం చేస్తారు.



# ఎస్టీయు నూతన కమిటీ ఎన్నిక





**చింతలపాలెం, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :**

చింతలపాలెం ఎస్టీయు (రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం) నూతన కమిటీ నియామకం శనివారం జరిగింది. మండల శాఖ అధ్యక్షునిగా సాదె సురేష్, ప్రధాన కార్యదర్శిగా మైలారిశెట్టి వీరేంద్రవర్మ ఎన్నికయ్యారని కమిటీ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి నాగేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా మద్దూరి వెంకటరెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా మంచికంటి కళావతి, జిల్లా కౌన్సిలర్లుగా వెంకటరమణ, నాగేశ్వర్‌రావు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగుల పెండింగ్ డిఎ, పిఆర్సీలను వెంటనే ప్రభుత్వం ప్రకటించాలని ఈ సందర్భంగా కొత్త కమిటీ డిమాండ్ చేసింది. ఎన్నికల అధికారిగా నాగేశ్వర్‌రావు వ్యవహరించారు.

## శ్రీ విద్యా భారతి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**తుంగతుర్తి, సెప్టెంబర్ 20, (ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తీరక్క పూలతో రంగులతో బతుకమ్మను కూర్చి పేర్చారు అనంతరం పూజలు చేసి బతుకమ్మ పాటలతో సందడి చేశారు సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి మల్లయ్య మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకట గోపాల్. అంబటి రమేష్ రామచంద్రు,అనిత, సునీత,సరిత,ఉమా, రాధా పాల్గొన్నారు.



# ‘శ్రీ నవభారత్ డిగ్రీ’పీజీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.

## ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రిన్సిపాల్,చిక్క ప్రభాకర్ గౌడ్

**భువనగిరి,సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి )**





భువనగిరి పట్టణంలోని ‘శ్రీ నవభారత్’ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆవరణలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో మహిళా విద్యార్థులు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా సాంప్రదాయ,దుస్తులు ధరించి కళాశాలకు హాజరయ్యారు. బతుకమ్మను,ఏడు రకాల పువ్వులతో ఆలయ గోపురం ఆకారం లో ఏడు పొరలుగా సాక్షాత్ ఆ మాతృదేవత మహాగౌరీని ప్రతిబింబించేలా అలంకరించారు .అనంతరం రంగు,రంగుల బతుకమ్మలను పేర్చి అందరు కలిసి ఎంతో ఉత్సాహంగా గౌరమ్మను కొలుస్తూ దాండియా పాటలు పాడుతూ బతుకమ్మ గీతాలు ఆలపించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ విశిష్టతను గూర్చి విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. ముందుగా ఆయన కళాశాల అధ్యాపక బృందం తో పాటు విద్యార్థు లు వారి తల్లి దండ్రులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయా లకు ప్రతీకగా నిలిచేది కేవలం బతుకమ్మ పండుగ మాత్రమే అని అన్నారు.బంధాలు, అనుబంధా లను,గుర్తు చేస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగా ణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికిచాటి చెప్పే పండుగే బతుకమ్మ పండుగ అని అన్నారు.ఈ కార్యక్రమం లో అంబికా పరిపూర్ణ,దీపిక కల్పన,అధ్యాపకులు రమేష్ శ్రీధర్,సంతోష్,క్రాంతి సునిల్ రఫీ శ్రీకాంత్ శ్రవణ్ భరద్వాజ్ వెంకటేష్,మజిద్ మనోహర్ నరేందర్,ఫూల్ చంద్ బాలకృష్ణ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఫించన్ వెంటనే పెంచాలని గ్రామ పంచాయతీ ముందు ధర్నా



**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 20 ( ప్రజా జ్యోతి ):**

వికలాంగులకు నెలకు 6000 రూపాయలు వృద్ధాప్య , వితంతువు , ఒంటరి మహిళలు,గీత,చేనేత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచాలని డిమాండ్ ఉన్న చౌడంపల్లి, గ్రామ పంచాయతీలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చెర్కుపల్లి వేణు మాదిగ,చెర్కుపల్లి నాగరాజు మాదిగలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇప్పుడు తుంగలో తోక్కడం సమంజసం కాదని తక్షణమే ప్రభుత్వం పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెర్కుపల్లి విష్ణు ,జేరిపోతుల భిక్షమయ్య, నర్సింహా,మేడి రాములు , నంద్యాల హనుమంతు రెడ్డి,చెర్కుపల్లి. చిన్న లక్ష్మమ్మ , ముత్తయ్య, ఇందిరమ్మ,బోల్లు చెన్నారెడ్డి ,నర్రా రాధమ్మ, పెద్ద లక్ష్మమ్మ ,ప్రతాప్ రెడ్డి , కమలమ్మ,దామెర గోపమ్మ, జి.పిచ్చమ్మ,మధూసూధన్ రెడ్డి , పార్వతమ్మ,చెర్కుపల్లి దేవయ్య,బసిరెడ్డి రాంరెడ్డి అధ్యక్షులు నక్క అశోక్,ఎల్లమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# పులిచింతల ప్రాజెక్టు సందర్శించిన కెఆర్ఎంబీ చైర్మన్ బి పి పాండే

**చింతలపాలెం సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :**

కృష్ణా నది యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబీ) చైర్మన్ బి పి పాండే శనివారం పులిచింతల ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టు డ్యాం వద్ద స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆయన స్థానిక అధికారులతో కలిసి పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రాజెక్టు డ్యాం పరిసరాలను స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం పులిచింతల జెన్ కో పవర్‌హౌస్‌ను సందర్శించి, విద్యుత్ ఉత్పత్తి పరిస్థితులు, ప్రాజెక్టు ఇన్‌ఫ్లో అవుట్‌ఫ్లో వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులు, ఇంజనీర్లు చైర్మన్‌కు వివరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట బోర్డు సభ్యులు కె కె జంగిడ్, పులిచింతల ప్రాజెక్టు సీఈ బి రాంబాబు, ఈఈ గుణకరరావు, డివిజన్ ఈఈ రామచంద్ర, డీఈఈలు అరుణకుమారి, సంతోష్ రాథోడ్, వెంకట్, లలిత పాల్గొన్నారు.



# జనావాసాల నడుమ లాడ్జి ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దంటూ కమిషనర్‌కు కాలనీ వాసుల వినతి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 20,( ప్రజాజ్యోతి ):**

నిబంధనలను పాటించకుండా జనావాసాల నడుమ ఏర్పాటు చేస్తున్న లాడ్జికి అనుమతి ఇవ్వవద్దంటూ శనివారం మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ కు కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అంకతి సత్యమయ్య, ముజ్జ రమేష్ లు మాట్లాడుతూ రెడ్డి కాలనీలోని కరాచీ బేకరీ వెనుక రెండవ సందులో ఉన్న నివాసయోగ్యమైన ఇంటిని కమర్షియల్ గా మారుస్తూ మొదటి అంతస్తులో బ్యాంకు ఏర్పాటు చేసి పైన అంతస్తులో లాడ్జి ఏర్పాటు చేసేందుకు యజమాని ప్రయత్నం చేస్తున్నాడని, ఇప్పటికే వాహనాల రద్దీతో బజారులో ఇబ్బంది ఏర్పడుతుందని అన్నారు. ఎలాంటి పార్కింగ్ సదుపాయం లేకుండా, సేఫ్టీ మెజర్స్ లేకుండా మున్సిపాలిటీ అధికారులు అనుమతులు ఎలా మంజూరు చేశారని, పోలీస్, ఫైర్ శాఖల అనుమతి ఉందా అని ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న లాడ్జికి అనుమతులు ఇవ్వవద్దంటూ కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్ల వెంకటరెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.




# వరదల వల్ల వరి, పత్తి పంటలకు నష్టం

**చౌటుప్పల్, సెప్టెంబర్ 20 ( ప్రజా జ్యోతి )**

: ఇటీవల కురిసిన వర్షాలకు వచ్చిన వరదల వల్ల చౌటుప్పల్



మండలంలోని పలు గ్రామాలలో వరి, పత్తి చేనులు,దెబ్బతిని రైతులకు నష్టం వాటిల్లిందని మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు తెలిపారు. మండలంలోని అల్లాపురం – దండు మల్కాపురం గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి వర్షాల వల్ల కూలిపోవడంతో ప్రజలు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. అల్లాపురం, దేవలమ్మ నాగారం, దండు మల్కాపురం గ్రామాలలో శనివారం మండల తహసీల్దారు వీరాబాయి, ఆర్ ఐ బాణాల రామ్ రెడ్డి, ఏఈఓ లతో కలిసి ఏవో నాగరాజు పర్యటించి అధిక వర్షాల కారణంగా వచ్చిన వరదలకు దెబ్బతిన్న వరి, పత్తి పంటలను పరిశీలించి ప్రాథమికంగా 63 ఎకరాల వరి చేను, చిన్న కొండూరు గ్రామంలో ఐదెకరాల పత్తి చేనుకు నష్టం సంభవించినట్లుగా నిర్ధారణ చేశారు. కార్యక్రమంలో శ్రీ ఆది మహా విష్ణు దేవాలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి, రామాలయ కమిటీ చైర్మన్ పన్నాల రాజు రెడ్డి, రాసాల జంగయ్య, బొమ్మ మైసయ్య, దోనూరు జనార్ధన్, పాక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రిక విలేకరులకు సన్మానిస్తున్న శ్రీ చంద్రమౌళీశ్వర దేవాలయ కమిటీ, ఆలయ పూజారులు

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):**

శ్రీ సీతారామ చంద్రమౌళ్వీర దేవాలయ కమిటీ, అలయా పూజారుల పాల సదా శివ శర్మ, పాల గణపతి శర్మ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పత్రిక విలేకరులకు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విలేకరుల సంఘం అధ్యక్షుడు మద్ద శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు సమాజంలో పత్రిక విలేకరలు పాత్ర కీలకమని అన్నారు. సమాజంలో జరిగే మంచి, చెడులను వెలిక తీయడంతో పత్రికలు పడుతున్నా బాధలు వర్ణతీతమని అన్నారు. ప్రస్తుతం సమాజంలో విలేకరుల అంటే చూలకన భావం ఏర్పడిందని అన్నారు. మండల పత్రిక విలేకరుల సేవలను గుర్తించి సన్మానం చేసిన ఆలయ పూజారి పాలశివయ్య వర్మకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నీలా లక్ష్మయ్య, బాస్కరశర్మ, విలేకరులు



సయ్యద్ పాష, బూడిద శ్రీనివాస్, బొమ్ము వెంకటరమణ, నంద్యాల వెంకటేశ్వర్లు, బోడ్డుపల్లి ముత్యాలు, చిలువేరు శ్రీధర్, షేక్ మొయినోద్దీన్, పెద్దిశెట్టి మంహేందర్, చేపూరి కార్తీక్, గ్యార 2 యాదగిరి, సతీష్, సైదులు, కొర్ర నాగరాజు, తొటపల్లి శ్రీను, ఖాదర్, వెంకటయ్య పాల్గోన్నారు.

# ఘనంగా పోషణ మాసం



**చింతలపాలెం సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)**

: పోషణ మాసం కార్యక్రమం లో భాగంగా శనివారం చింతలపాలెం మండలం లోని ఎర్రకుంట తండా అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా జంక్ ఫుడ్ వలన కలిగే ఆరోగ్య సమస్యలు, ముర్రిపాలు, అనుబంధ పోషక ఆహారం అవసరంపై వివరంగా తెలియజేశారు. అదేవిధంగా 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు ఆపార్ ఐడి తీసుకోవడం వల్ల కలిగే ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత, యర్రకుంట తండా పంచాయతీ కార్యదర్శి నాగమణి, ఎమ్ ఎల్ హెచ్ పి వినయ్, ఏఎన్ఎం సిహెచ్ కళ్యాణి, అంగన్వాడి టీచర్ నగ్మా, ఆయా, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

# రేణికుంట నుండి యదేచ్ఛగా అక్రమ ఇసుక, మట్టి రవాణా...

రాజాపేట, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) రాజపేట మండలం రేణిగుంట గ్రామం నుండి మట్టి ఇసుక రవాణా అక్రమంగా యదేచ్ఛగా కొనసాగుతుంది. శుక్రవారం శనివారం రెండు రోజులు నిబంధనలను పక్కకు పెట్టి 12 ట్రాక్టర్లలో మట్టి, ఇసుక రవాణా చేశారు. ఈ విషయం తహసిల్దార్ కు కూడా జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు. ఇసుక డంపు వేలం పాట పాడి నాలుగు రోజుల నుండి ఇష్టమొచ్చినట్లుగా డంపును సాకు చూపుతూ ఇసుక రవాణాను చేపట్టారు. మట్టిని కూడా ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయంపై అధికారులు చర్యలు తీసుకుని ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకలోటు లేకుండా చూడాలని అక్రమ మట్టి రవాణాపై మైనింగ్ అధికారులు స్పందించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



# గౌటె లక్ష్మణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత



**రాజాపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజాపేట లో ఇటీవల మరణించిన గడ్డం లక్ష్మి కుటుంబానికి ఫౌండేషన్ అధినేత గౌటే లక్ష్మణ్ శనివారం 50 కిలోల బియ్యం అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కూతురు లింగం, సున్నం బట్టి రాజు,దోమల పాండు, జాంగిర్ వరిమడ్ల కనకయ్య, గౌటే కృష్ణ, గౌటే

# ఘనంగా మోడల్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు

**నిడమానూరు,సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):**



మండల కేంద్రంలోని నిడమనూరు మోడల్ స్కూల్లో విద్యార్థిని,విద్యార్థులు శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బి.నిర్మల మాట్లాడుతూ పిల్లలందరూ ఉదయం నుంచే వారు సేకరించినటువంటి రంగురంగుల పూలతో పెద్ద పెద్ద బతుకమ్మలను భక్తి శ్రద్ధలతో తయారుచేసి ఆటపాటలతో పిల్లలందరూ చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి. నిర్మల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .



# తెలంగాణ ఆడబిడ్డలందరికీ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు

### తీరొక్క పూలతో ప్రకృతిని దైవంగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ

### తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ

### శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్గొండ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):**



తెలంగాణ రాష్ట్ర అడబిడ్డలందరికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఎంగిలి పూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని ఆయన అన్నారు. ప్రకృతినే దైవంగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని ఆయన చెప్పారు. ఈ తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను ఆటపాటలతో, ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని, ప్రజల జీవితాల్లో బతుకమ్మ పండుగ వెలుగులు నింపాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

# ప్రతిభ కనబర్చిన పట్టణ సీఐ శివశంకర్ కు రివార్డు



**కోదాడ టౌన్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**

విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన పట్టణ సీఐ శివశంకర్ కు రివార్డు లభించింది. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ నరసింహన్ చేతుల మీదుగా పట్టణ సీఐ శివశంకర్ రివార్డు అందుకున్నారు. కేసులు త్వరితగతిన పరిష్కారమయ్యేలా చొరవ చూపడం, క్రమశిక్షణతో విదులు నిర్వహించడంతో ఈ రివార్డు లభించింది.

# విద్యార్థి మనోహర్ మృతి అత్యంత బాధాకరం

కోదాడ టౌన్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):

కోదాడ మండలం గణపవరం గ్రామానికి చెందిన కుక్కడప్పు నాగేశ్వరరావు కుమారుడు మనోహర్ గత నెల రోజుల క్రితం వరద కాలవలో పడి చనిపోవడం అత్యంత బాధాకరమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. భవిష్యత్తు ఉన్న విద్యార్థి అతి చిన్న వయసులో మృతి చెందారని వారి కుటుంబానికి తప్పనిసరిగా అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన ఐదు లక్ష రూపాయలను చెక్కును మృతి చెందిన విద్యార్థి తండ్రి నాగేశ్వరావుకు అందజేశారు. ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి నాగేశ్వరావు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు సింగారెడ్డి హిమబిందు, మాజీ ఎంపీటీసీ సుమన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# వరల్డ్ టాప్ సైంటిస్ట్‌లలో విజ్ఞాన్ విద్యాసంస్థల అధ్యాపకునికి చోటు

## అధ్యాపకుని అభినందించిన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి)**

మండలంలోని దేశ్‌ముఖి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన అధ్యాపకుడు వరల్డ్ టాప్ 2శాతం సైంటిస్ట్‌లలో చోటు సాధించారని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అమెరికాలోని కాలిఫోర్నియా ప్రాంతంలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నిర్వహించిన సర్వేలో విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని మెకానికల్ విభాగానికి చెందిన డాక్టర్ ఎండీ రహమాన్ వరల్డ్ టాప్ 2శాతం సైంటిస్ట్‌లలో నిలిచారని తెలిపారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ వారు ఆగస్టు 2025 సంవత్సరం వరకు ఉన్న ఉత్తమ సైంటిస్ట్‌ల డేటాను తీసుకోవడంతో పాటు స్టాండర్డ్ సైన్స్ మేట్రిక్స్ క్లాసిఫికేషన్‌లో గల 44 సైంటిఫిక్ ఫీల్డ్స్, 174 సబ్ ఫీల్డ్స్‌ను పరిగణలోనికి తీసుకుని ఈ ఫలితాలను వెల్లడించారని తెలియజేసారు. అందులో భాగంగా డాక్టర్ ఎండీ. రహమాన్ ప్రచురించిన రీసర్చ్ పేపర్లన్నింటిని కూడా పరిగణలోనికి తీసుకుని వరల్డ్ టాప్ 2శాతం సైంటిస్ట్‌లలో గుర్తించారని వెల్లడించారు. వీరితోపాటు వడ్లమూడి విజ్ఞాన్ క్యాంపస్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీకు చెందిన ప్రొఫెసర్ అంబటి రంగారావు, డాక్టర్ కే.చంద్రశేఖర్, ఫార్మసీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన డాక్టర్ రుద్రపాల్ మిథున్, అడ్వాన్స్‌డ్ సీఎస్ఈ విభాగానికి చెందిన డాక్టర్ జోత్స్నాదేవి బోడపాటి, కెమికల్ విభానికి చెందిన ప్రొఫెసర్ టీ.సుబ్బయ్యలు వరల్డ్ టాప్ 2శాతం సైంటిస్ట్‌లలో నిలిచారని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రొఫెసర్‌లను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## మహర్షి డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):**

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని జిల్లా కేంద్రంలోని మహర్షి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్, కళాశాల కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి,చైర్మన్ జిన్నె రమాదేవి అన్నారు.శనివారం మహర్షి డిగ్రీ కళాశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని పూజించే గొప్ప సంప్రదాయం తెలంగాణ సొంతమని అన్నారు.ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలను పూజిస్తామని తెలిపారు.తెలంగాణ ఆడపడచులు అందరూ సంతోషంగా జరుపుకునే పెద్దపండుగ బతుకమ్మ అన్నారు.బతుకమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు.అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు కలిసి బతుకమ్మ పాటలను ఆలపిస్తూ ఆడిపాడారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.
తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతకమ్మ

## - ట్రినిటీ స్కూల్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

### - బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి

**చౌటుప్పల్, సెప్టెంబర్ 20 ( ప్రజా జ్యోతి )**

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మీ అన్నారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ట్రినిటి స్కూల్ ఆధ్వర్యంలో ముందస్తు గా గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా కోమటిరెడ్డి లక్ష్మి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు వివిధ రకాల పువ్వులతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు - సంధ్య దంపతులు,



ట్రినిటీ యాజమాన్యం కృష్ణారావు ఉజ్జని మంజుల, విద్యార్థులతో కలిసి ఆమె బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి లక్ష్మితో కలిసి సెల్ఫీలు దిగేందుకు యువతలు మహిళలు ఉపా ధ్యాయులు ఆసక్తి చూపారు. విద్యార్థులు మహిళలు ఉపాధ్యాయులతో కలిసి ఆమె దాండియా, బతుకమ్మల చుట్టూ ఆడి పాడారు.



## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబురం




**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి)**



పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం రోజున బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా సాంప్రదాయ దుస్తులు ధరించి భక్తిశ్రద్ధలతో పకృతిలో లభించే పూలను సేకరించి బతకమ్మ బతుకమ్మ బంగారు బతుకమ్మ అంటూ బతుకమ్మల చుట్టూ విద్యార్థులు చేరి ఆటపాటలు పాడి ఉత్సాహంగా గడిపారు. అలాగే ఉపాధ్యాయులు కూడా ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ కోలాటాలు వేస్తూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వంగూరు పాండు మాట్లాడుతూ కృష్ణవేణి స్కూల్లో చదువులకు సాంస్కృతికి సాంప్రదాయాలకు పండుగలకు విశిష్టతను విద్యార్థులకు నేర్పించడంలో ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ వంగూరు స్వాతి, ప్రిన్సిపాల్ విశ్వనాథ్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

హాలియా,సెప్టెంబర్20(ప్రజా జ్యోతి) : ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ వేడుకలను శనివారం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ముందస్తు ఘనంగా జరుపుకున్నారు.బ తుకమ్మ వేడుకలని పురస్కరించుకొని పట్టణంలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.రంగు రంగుల పూలతో బతుకమ్మ లను పేర్చి ఒక్కొక్క పువ్వు వేసి చందమామ ఒక్క జాములాయే చందమామ అంటూ పాడుకుంటూ చప్పట్లు చరుస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులు ఆడి పాడారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా రంగురంగుల దుస్తులు ధరించి పలువురుని ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేక బతుకమ్మ పండుగ అని అన్నారు. తొమ్మిది రోజులపాటు వివిధ పేర్లతో బతుకమ్మ సంబరాలు తెలంగాణలో జరుపుకుంటారని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మొదాల రవీందర్,మొహమ్మద్ కరీం,గుండు రాజు,నూకల సతీష్,నరేష్, నాగరాజు,మురళి తదితరులు పాల్గొన్నారు.



## క్రిష్ణవేణి లో బతుకమ్మ వేడుకలు.

రామన్నపేట సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి
మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, మహిళ ఉపాధ్యాయులు రంగు రంగుల పూలను సేకరించి భక్తి శ్రద్ధలతో బతుకమ్మ లను పేర్చారు. పసుపు కుంకుమలతో గౌరమ్మ ను అలంకరించి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాటలు పాడుతూ బతుకమ్మ ఆడుతూ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి. యాదగిరి, డైరెక్టర్ జె. మణి, మహిళ ఉపాధ్యాయులు ఉమారాణి, పూనం దాస్, వినోద, మహాలక్ష్మీ, లక్ష్మీదేవీ, లావణ్య, విజయలక్ష్మి, కరుణ, మమత, శైలజ, చైతన్య, సంధ్య, శ్రావణి, మాధవి, పి. లావణ్య, కళ్యాణి, ఎస్. ఉమారాణి, కవిత, బి.మమత, శ్వేత, రేణుక, సరిత, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# గుంతలను పూడ్చిన ట్రాక్టర్స్ యూనియన్ సభ్యులు



రామన్నపేట సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి

రామన్నపేట మండలం వెల్లంకి.%ఔ% గుండ్రంపల్లి గ్రామాల మధ్య రోడ్డుపై ఏర్పడిన గుంతలను వెల్లంకి లక్ష్మీనరసింహస్వామి ట్రాక్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం శ్రమదానం చేసి పూడ్చారు .జెసిబి ట్రాక్టర్ల సహాయంతో మట్టిని తోలి గుంతలలో నింపారు. ట్రాక్టర్స్ యూనియన్ సభ్యులు చేసిన ప్రయత్నాన్ని గ్రామస్తుల అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు గుడ్డేటి శ్రీనివాస్ సభ్యులు పినికేసే గోపాల్ రెడ్డి రాపోలు ఎల్లయ్య పినికేశి వినోద్ రెడ్డి మధుసూదన్ రెడ్డి మహేందర్ రెడ్డి సండ్ల గణేష్ అశోక్ చేకూరి మల్లేశ పాల్గొన్నారు.

# ఎస్.జి.ఎఫ్ ఆటల పోటీలలో గురుకుల విద్యార్థుల ప్రతిభ



నాగార్జునసాగర్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)

తిరుమలగిరి సాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల18,19 జరిగిన నియోజకవర్గస్థాయి ఎస్జీఎఫ్ఐ క్రీడా పోటీలలో నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల,కళాశాల విద్యార్థులు ఘనవిజయం సాధించడం జరిగింది. అండర్ 14 అండర్ 17 క్యాటగిరీలలో పాల్గొని,వాలీబాల్ అండర్ 17 ప్రథమ బహుమతి,వాలీబాల్ అండర్ 14 ప్రథమ బహుమతి,కోకో అండర్ 17 ప్రథమ బహుమతి,కోకో అండర్ 14 ప్రథమ బహుమతి,కబడ్డీ అండర్ 17 ప్రథమ బహుమతి సాధించడం జరిగింది.ఈ విజయం పట్ల ప్రధాన ఉపాధ్యాయులు రవికుమార్ వ్యాయామ ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు.

## మున్సిపాల్టీ ఆధ్వరంలో బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్రము లోనే అతి పెద్ద పండుగ బతుకమ్మ పండుగ అని ఈ పండుగ సందర్భంగా సూర్యాపేట పట్టణ మహిళలు బతుకమ్మ ఆడుటకు గాను ఏర్పాట్లు చేయడం జరుగుతుంది అని మున్సిపల్ కమీషనర్ సిఎచ్.హన్మంత రెడ్డి అన్నారు.ప్రతి సంవత్సరం విధంగానే ఈ సంవత్సరం కూడా చెరువు కట్టపై,రైతు



బజారు చౌరస్తా,శంకర్ విలాస్ నుండి కల్నల్ సంతోష్ బాబు విగ్రహం వరకు మరియు వివిధ వార్డు లలో బతుకమ్మ ఆడు ప్రాంతాలలో స్టోన్ డస్ట్ పోసి లెవెలింగ్ చేయుట లైటింగ్ ఏర్పాటు చేయుటతో పాటు చెర్వు లలోకి జనాలు పోకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయుట జరుగుతుంది అన్నారు,మరియు సద్దుల చెర్వు లోపల గలమెట్లకు మరియు రాజీవ్ చౌరస్తా లోని బతుకమ్మ విగ్రహానికి కలర్స్ వెయడం తో పాటు బతుకమ్మ నిమజ్జనానికి మహిళలు చెరువు లోకి దిగకుండా మున్సిపల్ పారిశుద్ధ్య,నీటి సరఫరా సిబ్బందిని నియమించుట జరుగుతుంది అన్నారు,వీరి పై పర్యవేక్షణ చేయుటకు గాను జవాన్లను సూపర్ వైజర్లుగా నియమించడము జరిగింది అన్నారు.మహిళలు ఎవరు కూడా చెరువులోకి నేరుగా దిగవొద్దు అన్నారు.

# గ్రామంలో విద్యుత్ సమస్య దశాబ్దాల కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే

## నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణాలకు శంకుస్థాపన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

## త్వరలోనే గిరిజన పోడు భూముల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తాం





నాగార్జున సాగర్ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి)

తిరుమలగిరి,సాగర్,మండలంలోని నాయకుని తండాలో రెండు కోట్ల ఎనభై లక్షల వ్యయంతో నూతన సబ్ విద్యుత్ స్టేషన్ నిర్మాణ పనులకు శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి శనివారం భూమి పూజ చేసి,నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు,అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం బిఆర్ ఎస్ పార్టీ సబ్ స్టేషన్ పనులు చేయకుండా జాప్యం చేసి కాలయాపన తోటి కాలం వెళ్లదీసుకున్నారని గుర్తు చేశారు.విద్యుత్ సమస్య తో ఇబ్బంది పడుతున్న నాయకుని తండా గ్రామస్తులకు ,నేడు గిరిజనుల దశాబ్దాల కల సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దే అని అన్నారు,గిరిజనులకు భూసమస్యలపై పైలేట్ ప్రాజెక్ట్ లో భాగంగా అతి త్వరలో బహిరంగ సభ ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా నూతన పట్టా పాసుపుస్తకాలు అందజేయబోతున్నామని అన్నారు. అదేవిధంగా ఎస్ సి,ఎస్టి.సబ్ ప్లాన్ నిధులు ద్వారా నాయకుని తండా నుండి సపావత్ తండా,జమ్మన కోట నుండి పైలాన్, గోదుమడక నుండి తునికి నూతల, రంగుండ్ల నుండి లక్ష్మి పురం లింక్ రోడ్లు మంజూరు చేస్తామని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,కాంగ్రెస్ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి,మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్,నియోజక వర్గ యువజన నాయకులు మేరావత్ మునినాయక్, మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, ఉపాధ్యక్షులు లాలు నాయక్,నాయకులు బిచ్యాలు,నాగేందర్, కొండలు,వెంపటి శ్రీను, బిక్కు,శౌరి,కొండ,సర్మన్ జబ్బార్,శ్రీను, భీలు,తారాసింగ్,శ్రీరాములు,రమేష్, మోతి, పాండు, రంగసాయి,రాజు,నర్సింహా, విద్యుత్ అధికారులు డిఈ శ్రీనివాస్ చారి, ఎడి దీప్తి,తిరుపతయ్య,నాగేశ్వర్ రావు,ఏ ఈ వెంకట్ రెడ్డి,%వీూా% బిక్షం,ఆర్ ఐ లక్ష్మి నర్సింహా,లైన్ మేన్స్,గ్రామస్తులు, తదితరులు,ఉన్నారు.

# సాంస్కృతి స్కూల్లో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబురం



మల్లేపల్లి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రంలోని సాంస్కృతి స్కూల్లో శనివారం రోజున బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా సాంప్రదాయ దుస్తులు ధరించి భక్తిశ్రద్ధలతో పకృతిలో లభించే పూలను సేకరించి బతకమ్మ బతుకమ్మ బంగారు బతుకమ్మ అంటూ బతుకమ్మల చుట్టూ విద్యార్థులు చేరి ఆటపాటలు పాడి ఉత్సాహంగా గడిపారు. అలాగే ఉపాధ్యాయులు కూడా ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ కోలాటాలు వేస్తూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కట్ట వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సంస్కృతి స్కూల్లో చదువులతో పాటు సాంస్కృతి, సాంప్రదాయాలకు పండుగలకు విశిష్టతను విద్యార్థులకు నేర్పించడంలో ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి,ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మునిపంపుల పాఠశాలలో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు..

రామన్నపేట సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి

రామన్నపేట మండలంలోని మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం రోజు "పేరెంట్స్ టీచర్ సమావేశం" ( పి టి ఎం సమావేశం ) మరియూ నో బ్యాగ్ డే కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం నుంచి దసరా సెలవులు కూడా కావడంతో విద్యార్థులు, సమావేశానికి వచ్చిన తల్లిదండ్రుల ఆనందో త్సాహాలతో మునిపంపుల ఉన్నత పాఠశాల లో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థినులకు బతుకమ్మల పోటీలు నిర్వహించారు తరగతుల వారిగా అందంగా బతుకమ్మలు పేర్చి గౌరమ్మలను పూజించి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో కలిసి పాటలు పాడుతూ బతుకమ్మాటలు ఆడారు కోలాటాలు వేసారు. ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహించుకున్నారు. ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరించి అనంతరం విద్యారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి ఉపాధ్యాయులు, తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వసంత, మనోహర్, మంజుల, త్రివేణి ప్రసాద్, రేవతి, మంజుల, సరోజ, పాల్వంచ హరికిషన్, శ్రీశైలం, సునిత, పారిజాత, నాగలక్ష్మి , రాకేశ్, అమరయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వెనిగండ్ల పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో బేచిలు బహుకరణ



నిడమనూరు,సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి)

ఃలయన్స్ క్లబ్ ఆఫ్ నిడమనూరు ఆధ్వర్యంలో రూ.65 వేల విలువ చేసే బెంచీలను వెనిగండ్ల ప్రాధమిక పాఠశాలకు బహుకరించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నిడమనూరు అధ్యక్షులు బెల్దే అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివి అన్నారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్– 1 లయన్ కె వి ప్రసాద్ ,వైస్ డిస్టిక్ గవర్నర్ –2 లయన్ కోడె సతీష్ , –మండల విద్యాధికారి శ్రీ లావూరి వెంకన్న , గౌరవ అతిథులు డిసిఎస్ లయన్ రామకృష్ణ ,డిసిటి లయన్ అశోక్ రెడ్డి , చార్టర్ ప్రెసిడెంట్ చేకూర హనుమంతరావు ,డిసిపాంపాటి శ్రీనివాసులు, కార్యదర్శి చిత్రమ్ అశోక్ , కోశాధికారి వంక బ్రహ్మన్న , పోలే డేవిడ్ , కట్టబోయిన గురువయ్య , సింగర్ కొండ కిషన్ , మెరుగు మధు, ప్రభాకర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుక్మరెడ్డి, రవికాంత్ రెడ్డి , శ్రీరామ్ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా కార్మిక సంక్షేమ కార్యాలయం ముందు సెప్టెంబర్ 23న ధర్నానుజయప్రదం చేయండి

### భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శియల్క సోమయ్య గౌడ్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాలో భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 23న సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నాకు భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ కార్మికులను పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్థానిక సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతల మల్లయ్య అధ్యక్షతన జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కార్మిక శాఖ అధికారులు కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న వెల్ఫేర్ బోర్డు క్లైమూలను వెంటనే పరిష్కరించడం లేదని, అలాగే వెల్ఫేర్ కోర్టును ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకూడదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా కోశాధికారి కొత్తపల్లి శివకృష్ణ, జిల్లా నాయకులు లకావత్ బాలాజీ నాయక్, మల్లెపాక నాగేష్, కందుల నాగలక్ష్మి,కొమర రాజు, ములకలపల్లి పద్మ పాల్గొన్నారు.




## ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాలను ఆదుకోవాలి

### కుటుంబానికి 25 లక్షల పరిహారం చెల్లించాలి

### అఖిలభారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం అధ్యక్షుడు బొల్లా శివశంకర్





సంస్థాన్ నారాయణపురం,

సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి) : ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అఖిలభారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం అధ్యక్షుడు బొల్లా శివశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గట్టుప్పల మండల కేంద్రంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న వర్కాల వేణుగోపాల్, పానుగంటి క్రాంతి, అప్పం యాదమ్మ కుటుంబాలను పరామర్శించారు. బొల్లా శివశంకర్ వెంట అఖిల భారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమత, మహిళా విభాగం అధ్యక్షురాలు దుశ్యాంతల, ప్రధాన కార్యదర్శి సునీత హ్యాండ్లూమ్ విభాగానికి చెందిన తిరుమల పాల్గొన్నారు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు ప్రభుత్వం 25 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆఫ్టర్స్ బ్యాంకు వేధింపులు ఎక్కువ అయ్యాయని ఆరోపించారు. చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని శివశంకర్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



కోదాడ టౌన్,సెప్టెంబర్ 20, (ప్రజా జ్యోతి):

ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్ లో జోనల్ ఇంచార్జ్ స్నేహలత ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్నేహలత మాట్లాడుతూ బతుకమ్మ అంటే పూల పండగే కాదని దేశంలోనే పువ్వులను దేవతలుగా కొలిచే సంప్రదాయం తెలంగాణలో మాత్రమే ఉన్నది అన్నారు. ప్రతి పువ్వులో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయని అన్నారు. తదుపరి ప్రిన్సిపాల్ పుల్లయ్య మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అందరిలో వెలుగు నింపాలని కోరుకున్నారు. బతుకమ్మ పండుగ పువ్వుల పండుగని పూల జాతర అని కొనియాడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుకుంటూ, ఆటపాటలతో బతుకమ్మలాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం బతుకమ్మ సంబరాలు

దీ న్యూ స్టాండర్డ్ స్కూల్ కరస్పాండెంట్ చంద్ర.

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)

తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం బతుకమ్మ సంబరాలు అని ది న్యూ స్టాండర్డ్ స్కూల్ కరస్పాండెంట్ చంద్ర అన్నారు,శనివారం పైలన్ కాలనీలోని ది న్యూ స్టాండర్డ్ స్కూల్ లో విద్యార్థులతో కలిసి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల సీనియర్ కరస్పాండెంట్ చంద్రశేఖర రావు హాజరై విద్యార్థులకు,ఉపాధ్యాయులకు,పట్టణ ప్రజలకు,బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు,బతుకమ్మ సంబరాలు మన సంస్కృతి సంప్రదాయాలకు ఆడపడుచుల గొప్పతనాన్ని చాటుతుందన్నారు, బతుకమ్మ సంబరాలలో తెలంగాణ ప్రజలు గొప్పగా జరుపుకుంటారని అన్నారు, అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లత,నాగమణి, రెహానా,శ్రీలత, లక్ష్మి,ప్రసన్న,గాయత్రి ఫ్లాశి, సుభాషిని,తదితరులు పాల్గొన్నారు.



## మహిళా యోజన పథకం ద్వారా అనాధలకు,ఒంటరి మహిళలందరికీ రూ.50 వేల ఆర్థిక సహాయం అందించాలి..,! – బీసీనేత లింగంగౌడ్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 20,(ప్రజాజ్యోతి):

మహిళా యోజన పథకం ద్వారా హస్తంలోని అనాధలు ఒంటరి మహిళలందరికీ 50 వేల ఆర్థిక సహాయం అందజేయాలని పిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనాధలకు,ఒంటరి మైనార్టీ మహిళలకు “మైనార్టీ మహిళా యోజన పథకం” కింద రూ.50 వేల ఆర్థిక సాయం అందించడాన్ని స్వాగతిస్తున్నామని, మిగతా మహిళలందరికీ కూడా ఈ పథకం వర్తించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మైనారిటీల కోసం పేద కుటుంబాలకు చెందిన వారికి ఆర్థిక భరోసా కల్పించడానికి మరియు వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఇలాంటి



పథకాలు పెట్టడంఅభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఓట్ బ్యాంక్ రాజకీయాల కోసమే మైనార్టీ వర్గాలకు ఇవ్వడం సరికాదన్నారు. మిగతా వర్గాలు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి పన్నులు కట్టడం లేదా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయలేదా అని ఈ సందర్భంగా జాజుల ప్రశ్నించారు. ఈ పథకాన్ని అందరికీ వర్తింపజేయాలని కోరారు.

## ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి



**పెన్ పహాడ్ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని ధూపహాడ్ ప్రాథమిక పాఠశాలనుండి మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ప్రధానోపాధ్యాయులు ఇటుకల నగేష్, ఉపాధ్యాయురాలు పి.వాణి లను పెన్ పహాడ్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి నాగేశ్వరరావు ధర్మపత్ని ధనలక్ష్మి దంపతులు ధూపహాడ్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సన్మానించారు. చెరుకుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు మండల స్థాయిలో ఉత్తమ అవార్డు పొందడం చాలా ఆనందదాయకమని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని విలువలను పెంపొందించడానికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలన్నారు. విద్యార్థులు వివిధ రంగాలలో రాణించేందుకు వారిని ఉన్నత స్థాయికి చేర్చడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో పవిత్రోత్సవములు

మఠంపల్లి సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి

మఠంపల్లి మండలంలోని మట్టపల్లి మహక్షేత్రములో శ్రీ రాజ్యలక్ష్మి,చెంచులక్ష్మి,భక్త ప్రహ్లాద సహిత యోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారికి త్రయాహ్నికదీక్షగా వైఖానస శాస్త్రానుసారంగా పవిత్రోత్సవములు అత్యంత వైభవముగా నిర్వహించబడునున్నవి.పవిత్రోత్సవములో భాగంగా శనివారం ఉదయం 8-00లకు విశ్వక్సేనారాధన,పుణ్యాహవాచన,వాస్తుపూజ,వాస్తుహెరీమం,వాస్తు ఎ ం ృ గీ ౢ శ ం ణ పంచగవ్యప్రోక్షణ,అగ్నిమధన,శిలావిహరణం,అకల్మషహెరీమం,అగ్నిప్రతిష్టాపన, పవిత్రములకు శుద్ధి,హరిద్రోదకప్రోక్షణ,సప్తదశకుంభాసాదన,అవాహన, అ బి , వ ం ృ న , నీ ం ా జ మంత్రపుష్పములు,రామాయణ,భాగవత,సూర్యనమస్కార పారయణములు,సాయంత్రం గం.ఎ 7-00లకు అగ్నిధ్యానము, శయ్యావేది ప్రకల్పనం,పవిత్ర ఆవాహానం,పంచశయ్యాధివాసములు,ద్వాదశ సూక్తపఠన అభిమంత్రణ,సుదర్శనా యంత్రస్థాపన,అష్టమంగళ పంచాయుధ స్థాపన, హౌత్ర ప్రశంసనము,బలిహరణ, రామాయణాది ఇతిహాస నివేదన,నిరాజన మంత్రపుష్పములు కార్యక్రమములు జరిగినవి.యాజ్ఞిక నిర్వాహణ ఆగమ ప్రవర బొర్రా వాసు దేవాచార్యులు,ముత్తారంగ్రా? ఖమ్మంవారి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించబడుచున్నవి.ఇట్టి కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు,విజయ్కుమార్,కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్,తూమాటి రామాచార్యులు,తూమాటి శ్రీనివాసాచార్యులు,తూమాటి కృష్ణమాచార్యులు,అద్దేపల్లి లక్ష్మణాచార్యులు,పద్మనాభాచార్యులు,బదరీనారాయణా చార్యులు,మార్తి లక్ష్మీనరసింహమూర్తి, మరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సమాజ నిర్మాణం ఉపాధ్యాయుల కృషి పైనే ఆధారపడ్డది-

**నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి**



**నిడమానూరు,సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):**

సమాజ నిర్మాణం ఉపాధ్యాయుల కృషి పైనే ఆధారపడి ఉందని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, తహశీల్దార్ జంగాల కృష్ణయ్య అన్నారు. నిడమనూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఎంఈఓ లావూరి వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు.నిడమనూరు మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 22 మంది ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి మెమొంటో, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ ఉన్నతిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు.అదేవిధంగా ఉత్తమ పౌరులను తీర్చిదిద్ది సమాజానికి అందించే గురువుల ప్రాధాన్యం నేటి ఆధునిక యుగంలోనూ తగ్గలేదన్నారు. సమాజ నిర్మాణంలో ఉత్తమ పౌరులను అందించేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నాగజ్యోతి, గోపి, శ్రీ వెంకట్, ఉపాధ్యా సంఘాల నాయకులు పాంపాటి శ్రీనివాసులు, కొమ్మరాజు సైదులు, మురారి శెట్టి రమేశ్, వెంకట్ రెడ్డి ,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లను వెంటనే పెంచాలి

**పెన్ పహాడ్ సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):**

ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆసరా పింఛన్లను పెంచాలని పెన్ పహాడ్ మండలంలో వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు శనివారం వినతి పత్రం అందజేసినారు ,మందకృష్ణ మాదిగ ఆదేశానుసారంవికలాంగుల పింఛన్ పెంచాలని డిమాండ్ చేస్తూ అనంతారం, పొట్లపాడు, గ్రామ పంచాయితీ కార్యాలయాలు వికలాంగులు ముట్టడించినారు.గత ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆసరా పెన్షన్లను పెంచాలని గత ఇరవై నెలలుగా పెన్షన్లను పెంచకుండా కాలయాపన చేస్తూ గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ( ప కా ం ం వికలాంగులకు నాలుగు వేల రూపాయలు నుంచి ఆ ం ఎ ల రూపాయలకు పెంచుతామని



వృద్ధులకు రెండువేల రూపాయల నుంచి నాలుగు వేలకు పెంచుతామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీని అమలు చేయాలని గ్రామపంచాయతీ కార్యాలయాలను ముట్టడి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వికలాంగుల పోరాట సమితి గ్రామ శాఖ అధ్యక్షులు కోమటిరెడ్డి కృష్ణారెడ్డి మరియు ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు కొండేటి గోపి మాదిగ మామిడి నాగార్జున మామిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలల్లో విద్యార్థులతో బతుకమ్మ సంబరాలు

**పెన్ పహాడ్ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా శనివారం జరుపుకున్నారు.కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల గూడెపూకుంట తండలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి ప్రధానోపాధ్యాయులు పీ ఆర్ టి యు టి ఎస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు అల్లాడి సత్యనారాయణ పాఠశాల ఉపాధ్యాయులు పి యాదగిరి మాజీ సర్పంచ్ భూక్యా బద్రిక రవీందర్



అంగన్వాడి ఆయా బుచ్చమ్మ మరియు విద్యార్థిని విద్యార్థులు కలిసి తెలంగాణ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సాంస్కృత కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు

మఠంపల్లి సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి

తెలంగాణ విద్యుత్ శాఖ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ హుజూర్నగర్ డివిజన్ ముందు అంబేద్కర్ స్కాచ్ ఓపెనింగ్ సందర్భంగా ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నిర్వహించిన సంస్కృతి కార్యక్రమంలో మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన సెంటాన్స్ హై స్కూల్ మఠంపల్లి అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థుల సంస్కృత కార్యక్రమంలో రాష్ట్రస్థాయి విద్యుత్ అధికారులను సిబ్బందిని అలరించారు.దీనికి సంబంధించిన విద్యుత్ ఉద్యోగులు వీటి విద్యార్థులకు మెమొంటో సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ భూక్య వెంకటేశ్వర్లు సబ్ ఇంజనీరు విద్యుత్ శాఖ డాక్టర్ గుంటి పిచ్చయ్య లైన్ ఇన్స్పెక్టర్ విశ్వ కళా వేదిక రాష్ట్ర తెలంగాణ అధ్యక్షులు డాక్టర్ పగడాల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పిల్లలకి అవార్డులు ప్రధానం చేసినారు.ఇట్టి కార్యక్రమంలో బివి రామారావు ఈశ్వర్ కళావేదిక ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## దశదినకర్మకు హాజరైన దైద రవీందర్.

**రామన్నపేట,సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి**

మండలంలోని నీర్నాముల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నోముల మారయ్య ఇటీవల మరణించారు. వారి దశదినకర్మకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ హాజరై చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. వీరి వెంట సుదర్శన్,సత్య ప్రకాష్,కొండల్ రెడ్డి, పర్వతాలు,యాదయ్య, యాదయ్య, శివ, విజయ్, నరసింహ, రమేష్, నరేందర్, శ్రీకాంత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# మనకు ఒక బలహీన ప్రధాని ఉన్నారు

**అమెరికాలో భారీగా పెరిగిన వీసా ఫీజులు**

**ప్రధాని మోదీ బలహీన ప్రధాని అంటూ రాహుల్ తీవ్ర విమర్శ**

**లక్ష డాలర్లకు చేరిన వార్షిక ఫీజుతో భారతీయులపై పెను భారం**

**మోదీ-ట్రంప్ స్నేహం వట్టిదేనని ఆరోపించిన కాంగ్రెస్ నేతలు**

**అమెరికన్ల ఉద్యోగాల కోసమే ఈ నిర్ణయమన్న ట్రంప్ ప్రభుత్వం**

హైదరాబాద్,

అమెరికా తీసుకున్న హెచ్-1బీ వీసా ఫీజు పెంపు నిర్ణయం ఇప్పుడు భారత్‌లో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ పరిణామంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నేను మళ్లీ చెబుతున్నా... భారత్‌కు ఒక బలహీన ప్రధాని ఉన్నారంటూ ఆయన ఘాటుగా విమర్శించారు. శనివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. హెచ్-1బీ వీసా ఫీజును 1,00,000 డాలర్లకు పెంచడం వల్ల అత్యధికంగా నష్టపోయేది భారతీయులేనని పేర్కొంటున్న ఒక వార్తా కథనాన్ని కూడా ఆయన తన పోస్టుకు జత చేశారు. 2017 జులై 5న కూడా తాను ఇదే విధంగా "భారత్‌కు బలహీన ప్రధాని ఉన్నారు" అని చేసిన పాత పోస్టును ఆయన గుర్తుచేశారు. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల 71 శాతం హెచ్-1బీ వీసాలు కలిగి ఉన్న భారతీయులపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడనుంది. గతంలో 1,700 నుంచి 4,500 డాలర్ల మధ్య ఉన్న ఈ ఫీజును అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకంగా లక్ష డాలర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. వీసా ప్రోగ్రామ్ దుర్వినియోగాన్ని అరికట్టి, దేశీయ అమెరికన్లకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు అమెరికా ప్రభుత్వం తన ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వ విధానాలను తప్పుబట్టింది. కాంగ్రెస్ ఎంపీ మనోజ్ కుమార్ మాట్లాడుతూ, "ఒకవైపు ట్రంప్‌తో గొప్ప స్నేహం అంటారు, మరోవైపు భారతీయులపై ఇలాంటి భారం మోపుతున్నారు. ఆయన తనను తాను రాజులా భావిస్తున్నారు" అని విమర్శించారు. మరో కాంగ్రెస్ నేత సురేంద్ర రాజ్‌పుత్ మాట్లాడుతూ, "మోదీకి స్నేహితుడినని చెప్పుకు ంటూనే అమెరికా శత్రువులా ప్రవర్తిస్తోంది. చాబహార్ పోర్టుపై ఆంక్షల నుంచి భారత వస్తువులపై 50 శాతం టారిఫ్‌ల వరకు అన్నీ మనకు వ్యతిరేకంగానే ఉన్నాయి" అని ఆరోపిం చారు. హెచ్-1బీ వీసా అనేది అమెరికా కంపెనీలు టెక్నాలజీ, ఇంజనీరింగ్ వంటి రంగాలలో నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను తాత్కాలికంగా నియమించుకో వడానికి అనుమతించే ఒక వర్క్ పర్మిట్. ఏటా 85,000 వీసాలను జారీ చేస్తుండగా, తాజా నిర్ణయం భారతీయ టెకీలపై, వారిని నియమించుకునే అమెరికన్ టెక్ కంపెనీలపై కూడా తీవ్ర ప్రభావం చూపనుంది.

# కారణం లేకుండా బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు



**పెన్ పహాడ్ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):**

బిఆర్ఎస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్టులు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలు కాంగ్రెస్ నాయకులు పెట్టడంతో బిఆర్ఎస్ శ్రేణులు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. దీంతో క్యాంపు కార్యాలయంలో ఏ ఫోటోలు ఉంచాలన్న తీసివేయాలన్నా అధికారులు చూసుకుంటారని కాంగ్రెస్ జై జైలు అంటూ క్యాంపు కార్యాలయంలో అక్రమంగా తోసుకొని పోవడంపై బిఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం చెంది సోషల్ మీడియాలో కాంగ్రెస్ నేతల చర్యలను పోస్ట్ చేశారు. పోలీసులు బిఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకుని అసలు కారణం ఏమిటో గోప్యంగా ఉంచారు. మొదట అరెస్టు అయిన బి ఆర్ ఎస్ నాయకులు దొంగరి యుగేందర్, జగన్ ,పర్వతం నాగయ్య ,గ్రామంలో గొడవలు సృష్టిస్తున్నారని అందుకే ముందస్తు చర్యలు తీసుకున్నారా? రాజకీయ ఒత్తిడి కారణంగానే ఈ చర్య తీసుకున్నారన్న చర్చ మండల వ్యాప్తంగా జోరుగా ప్రచారం జరుగుతుంది అరెస్టు వార్తతో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. స్టేషన్ వద్ద కొంతసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది ఒత్తిడి పెరగడంతో పోలీసులు చివరికి ఆ నాయకులను విడుదల చేశారు. పెన్ పహాడ్ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్ అరెస్ట్ కంటే ముందుగా గత కొద్ది రోజుల క్రితం జిల్లాలోని చివ్వెంల మండలం పరిధిలోని దురాజ్ పల్లి ఐదవ వార్డు బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ భాషను ఎటువంటి ఆధారాలు లేకుండా అధికార పార్టీ నాయకుల ఆదేశాలతో పోలీసులు అరెస్టు చేయడంతో పెద్ద ఎత్తున బి ఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్ కు పెద్ద ఎత్తున చేరుకోవడంతో వెంటనే విడుదల చేయడం జరిగింది.

# తొక్కుకుంటూ వెళ్లాల్సిందే: కవిత

**రాజకీయాల్లో ఎవరూ స్పేస్ ఇవ్వరన్న జాగృతి అధ్యక్షురాలు**

**కాంగ్రెస్ లోకి వెళ్లే ఆలోచన తనకు లేదని స్పష్టత**

**చింతమడకలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొంటానని వెల్లడి**

హైదరాబాద్,

రాజకీయాల్లో ఎవరూ ఎవరికీ చోటివ్వరని, తొక్కుకుంటూ ముందుకు వెళ్లాల్సిందేనని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కొత్త పార్టీ ఏర్పాటు విషయమై ఇంకా ఆలోచించలేదని చెప్పారు. కాంగ్రెస్ లోకి వెళతారన్న ప్రచారాన్ని కవిత తిప్పికొట్టారు. తనకు ఆ ఆలోచనే లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ పెద్దలు ఎవరూ తనను సంప్రదించలేదని తేల్చిచెప్పారు. హరీశ్ రావుతో విభేదాలపై స్పందిస్తూ.. కాళేశ్వరం అంశంలో తప్ప హరీశ్ రావుపై తనకెలాంటి కోపంలేదన్నారు. నీటిపారుదల శాఖలో ఫైళ్లు నేరుగా ముఖ్యమంత్రి వద్దకే వెళుతున్నాయని 2016లోనే తాను కేటీఆర్ కు సూచించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ, హరీశ్‌రావు, సంతోష్ సోషల్ మీడియాలు తనపై చేస్తున్న దాడిని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. కాగా, ఆదివారం చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకలకు తాను హాజరవుతానని కవిత తెలిపారు.

## ఆల్మట్టి విషయంలో సుప్రీంకు వెళతాం..

ఆల్మట్టి ఆనకట్ట పెంపు విషయంలో కర్ణాటక ప్రభుత్వ తీరుపై కవిత మం డిపడ్డారు. సుప్రీంకోర్టు స్టే విధించినా అక్కడి సర్కారు లెక్కచే యడంలేదని విమర్శించారు. కర్ణాటకను అడ్డుకోకుంటే కృష్ణా నదిలో నీటి చుక్క కూడా మిగలదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్మట్టిపై వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. లేద ంటే జాగృతి తరఫున తామే అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతామని ప్రభుత్వాన్ని కవిత హెచ్చరించారు.

# ప్రజల జేబులు కొట్టడానికే 'రోడ్ సేఫ్టీ సెస్': కేటీఆర్

**కొత్త వాహనాలపై రోడ్ సేఫ్టీ సెస్ విధింపుపై కేటీఆర్ ఆగ్రహం**

**ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు ఇవ్వకుండా ప్రజలపై భారం మోపడం ఏంటని ఫైర్**

**వాహనాన్ని బట్టి రూ. 2 వేల నుంచి రూ. 10 వేల వరకు అదనపు వసూలు**

**గ్యారెంటీలను గాలికొదిలేసి పన్నులు వేస్తున్నారని తీవ్ర విమర్శ**

**ఇది పేద, మధ్యతరగతిని దగా చేయడమేనన్న మాజీ మంత్రి**

తెలంగాణలో కొత్తగా వాహనాలు కొనుగోలు చేసేవారిపై 'రోడ్ సేఫ్టీ సెస్' పేరుతో ప్రభుత్వం అదనపు భారం మోపడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రంగా తప్పుపట్టారు. ఇది పేద, మధ్యతరగతి ప్రజలను దగా చేయడమేనని ఆయన మండిపడ్డారు. రహదారి ప్రమాదాల నివారణకు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాల్సింది పోయి, ఆ భారాన్ని ప్రజలపైకి నెట్టడం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక వైఖరికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ నుంచి నిధులు కేటాయించి రహదారుల భద్రతా ప్రమాణాలను పెంచాల్సిన బాధ్యతను విస్మరించి, అమాయక ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయాలని చూడటం దారుణమని కేటీఆర్ అన్నారు. కొత్తగా కొనే ప్రతి వాహనంపై రూ. 2 వేల నుంచి రూ. 10 వేల వరకు సెస్ వసూలు చేయాలన్న నిర్ణయం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'హైడ్రా' వంటి తప్పుడు విధానాలతో ప్రభుత్వ ఖజానాకు గండికొట్టి, ఇప్పుడు ఆ లోటును పూడ్చుకోవడానికే ఇలాంటి పన్నులు వేస్తున్నారని ఆయన ఆరోపించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఇచ్చిన గ్యారెంటీలను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ప్రజల నుంచి రూ. 270 కోట్లు ముక్కుపిండి వసూలు చేసేందుకు కుట్ర పన్నుతోందని దుయ్యబట్టారు. కష్టపడి పైసా పైసా కూడబెట్టుకుని, అప్పు చేసి వాహనాలు కొనే సామాన్యుల జేబులు కొట్టే ఇలాంటి చర్యలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలు కాంగ్రెస్ సర్కారును క్షమించరని ఆయన హెచ్చరించారు.